క్లుప్తంగా

మెరుగైన ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ


సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

వెల్దుర్తి(తూప్రాన్): ఇంటర్మీడియెట్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టినట్లు శ్రీరాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నర్సింహులు తెలిపారు. గురువారం కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి స్టడీ మెటీరియల్ అందజేయడంతో పాటు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో అధ్యాపకులు మదన్‌మోహన్, నాందేవ్, స్వామి, మహేశ్, వందన, నరేష్, బాలకృష్ణ, శ్రీనివాసులు, రేణుకాదేవి పాల్గొన్నారు.

విద్యార్థులను చదివించాలి


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ హరిప్రసాద్

చేగుంట(తూప్రాన్): విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించాలంటే ఇంటివద్ద చదివించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్ నాయుడు అన్నారు. గురువారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన విషయాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తామని, వారి చదువు కోసం తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు ప్రమీలారాణి, ఫర్హానా, స్వర్ణలత, నీరజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రమోద్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరయ్యేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ నాగేందర్ అన్నారు. గురువారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు వారంలో జారీ చేయాలి


గౌతాపూర్‌లో మాట్లాడుతున్న శ్రీకాంత్

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉపాధి పనులకు కొత్త జాబ్ కార్డుల కోసం అర్హులు దరఖాస్తు చేసుకుంటే వారంలోగా జారీ చేయాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో గురువారం 2022–23 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ నివేదికపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీనెల నాలుగో శుక్రవారం ఉపాధి పనులపై గ్రామసభ నిర్వహించాలన్నారు. పని జరిగే ప్రదేశాలను ఏపీఓ, ఎంపీడీఓలు తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, కార్యదర్శి దుర్గ, ఫీల్డ్ అసిస్టెంట్ మాన్‌సింగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దొంగ పట్టివేత

చేగుంట(తూప్రాన్): రాత్రి వేళల్లో బైకుల్లో పెట్రోల్‌తో పాటు వాహనాల బ్యాటరీలు చోరీ చేస్తున్న దొంగను స్థానికులు పట్టుకొని చితకబాదిన సంఘటన చేగుంటలో గురువారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కొద్దిరోజులుగా చేగుంటలో ద్విచక్రవాహనాలతో పాటు వాటి బ్యాటరీలు, పెట్రోల్ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేస్తున్నారు. ఈక్రమంలో గ్రామస్తులు నిఘా పెట్టగా స్టేషన్ రోడ్డులో ఓ బైక్ నుంచి పెట్రోల్ తీస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. దొంగను చితకబాదగా తన పేరు రాకేశ్ అని, నిజామాబాద్ జిల్లా బతుకుదెరువు కోసం వచ్చినట్లు తెలిపాడు. అనంతరం పోలీసులకు అప్పగించారు.

చలి తీవ్రత నుంచి నారుమళ్లను రక్షించుకోవాలి

కొల్చారం(నర్సాపూర్): చలి తీవ్రత నుంచి వరి నారుమళ్లను రైతులు రక్షించుకోవాలని ఏఈఓ ప్రతిభ అన్నారు. గురువారం మండలంలోని పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్ గ్రామాల రైతుల పొలాల్లోని నారుమళ్లను పరిశీలించారు. నారుమళ్ల రక్షణకు కార్బండిజం, మంకోజెబ్ మందులను 2.5 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.

పథకాల అమలుకు ప్రజాపాలన

అభయ హస్తం గ్యారంటీ పథకాల అమలుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టింది. ఆయా నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాల్లో గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి, పథకాల అమలుకు ప్రజాపాలన చేపట్టినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి


నర్సాపూర్ మండలం అద్మాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి


నార్సింగి మండలం వల్లూర్‌లో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ శ్రీనివాస్‌రావు


బీకొండాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల గురించి వివరిస్తున్న రెవెన్యూ సిబ్బంది


అక్కన్నపేటలో దరఖాస్తులకోసం బారులు తీరిన జనం


నడిమితండాలో దరఖాస్తులు ఇస్తున్న మహిళలు


చల్మెడ గ్రామంలో..

బిల్లులు మంజూరు చేయండి

సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు వినతి


మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షపతి

రామాయంపేట(మెదక్): గత ప్రభుత్వంలో తాము చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పించాలని గురువారం జరిగిన రామాయంపేట మండల సమావేశంలో సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ భిక్షపతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్‌లు మహేందర్‌రెడ్డి, శ్యాములు, సుభాశ్ మాట్లాడారు. టీఎస్ బీపాస్ నిధులు తమ ఖాతాల్లో నిల్వ ఉన్నప్పటికీ వాటిని వాడుకోవడానికి అధికారులు అంగీకరించడంలేదని ఆరోపించారు. జిల్లాలోని ఇతర మండలాల్లో ఈ నిధులను వినియోగించుకుంటున్నారన్నారు. స్పందించిన ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ నిధుల వినియోగం విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా సర్పంచులు, ఎంపీటీసీలు కృషి చేయాలన్నారు.

ఉదయం వేళల్లో ఆర్టీసీ బస్సులు సకాలంలో రాకపోవంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగులు, దంతేపల్లి, కిషన్‌తండా సర్పంచులు సురేశ్, సుభాశ్ ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. సకాలంలో బస్సులు తిరిగేలా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ కంట్రోలర్ హామీ ఇచ్చారు. రామాయంపేటలో వ్యవసాయశాఖ ఏడీ పోస్టును పునరుద్ధరించి పక్కా భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీటీసీ నాగులు విజ్ఞప్తి చేశారు. ఆయన సూచన మేరకు సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ సంధ్య, వైస్ ఎంపీపీ స్రవంతి, తహసీల్దార్ రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం


అంగన్‌వాడీ కేంద్రం వద్ద ప్రజా ప్రతినిధులు, అధికారులు

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని జిల్లా వెల్ఫేర్ అధికారి బ్రహ్మాజీ, ఎదుల్లాపూర్ సర్పంచ్ కీర్తన అన్నారు. సెగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం సుందరీకరణ తో పాటు ఆట వస్తువులు, పుస్తకాలు, బ్యాగ్ పంపిణీ, గర్భిణులకు సీమంతం చేశారు. గ్రామానికి బహూకరించిన వాటర్ ఏటీఎంని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సెగల్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రుచిసింగ్, వేమనారాయణ, సీడీపీఓ హేమభార్గవి, సూపర్ వైజర్ సంతోష, కార్యదర్శి రాఘవేంద్ర భట్టాచార్యులు, ఉప సర్పంచ్ పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి


అజ్జమర్రిలో ఎంపీడీఓ శశిప్రభకు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్, తదితరులు


మిన్‌పూర్‌లో వినతి పత్రం అందజేస్తున్న యువకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని కోరుతూ అజ్జమర్రి గ్రామ సర్పంచ్ పరశురాంరెడ్డి, నిరుద్యోగులు ఎంపీడీఓ శశిప్రభకు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో గురువారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పరిశీలనకు వచ్చిన ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరశురాంరెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్‌లో విలీనం చేస్తే నిరుద్యోగులు, ఉద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని, మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ కలిపి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మెదక్‌ను చార్మినార్ జోన్ కలపాలని కోరుతూ గురువారం మిన్‌పూర్‌లో జరిగిన గ్రామసభలో యువకులు మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. వెనుకబడిన మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్లాలో విలీనం చేయడంవల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతారన్నారన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని ప్రజాపాలన గ్రామసభలో నిరుద్యోగులు, యువకులు వినతిపత్రం అందచేశారు. గురువారం మండలంలోని బూరుగడ్డలో అధికా


బూరుగడ్డ గ్రామసభలో వినతి పత్రం ఇస్తున్న నిరుద్యోగులు

రులు ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు నిరుద్యోగులు ప్రజాపాలన కౌంటర్‌లో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్‌లో విలీనం చేస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని డిమాండ్ చేస్తూ యువకులు ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన అధికారులకు వినతిపత్రం అందజేశారు. గురువారం మండల పరిధి ఉసిరికపల్లి గ్రామానికి వచ్చిన అధికారులు ప్రత్యేక అధికారి నర్సయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌చారిని మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలని కోరారు.

రేషన్‌కార్డు ఉంటేనే దరఖాస్తు ఫారం

- అయోమయంలో ప్రజలు
- అధికారుల తీరుపై ఆగ్రహం


వివరాలు అడుగుతున్న మున్సిపల్ చైర్మన్ రవీందర్

తూప్రాన్: ఆరు గ్యారంటీల దరఖాస్తులకు రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు ఫారం ఇస్తామని అధికారులు చెప్పడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి అభివృద్ధి ఫలాలను అందిస్తామని ఆరు గ్యారంటీలను ప్రకటించిన సంగతి తెలిసిందే. మున్సిపల్ కేంద్రంలో గురువారం ప్రజాపాలన దరఖాస్తుల కోసం ప్రజలు తరలిరావడంతో రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు ఫారం ఇస్తామని తెలపడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రభుత్వం రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోమని సూచిస్తే, అధికారులు రేషన్ కార్డు ఉంటనే దరఖాస్తు ఇస్తామని చెప్పడంతో అయోమయానికి గురైయ్యారు. ఈ విషయాన్ని జిల్లా ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ శైలేందర్‌ను మున్సిపల్ చైర్మన్ అడుగగా తమకు ఉన్నతాధికారుల నుంచి రేషన్ కార్డు ఉన్నవారికే దరఖాస్తు ఫారాలు ఇవ్వాలని తెలిపారన్నారు. లేని వారు తెల్ల కాగితంపై రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పంటల సాగుకు రుణాలు

ఎస్‌బీఐ మేనేజర్, నోడల్ అధికారి లక్ష్మీకాంతరెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు పంటల సాగుకోసం కేంద్ర ప్రభుత్వం రుణాలు ఇస్తుందని ఎస్‌బీఐ మేనేజర్, నోడల్ అధికారి లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని సదాశివపల్లి, రాజిపేట గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంటల సాగు కోసం రైతులకు రుణాలు మంజూరు చేస్తుందన్నారు. దీంతోపాటు పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి ద్వారా రూ.6 వేల పెట్టుబడి సహాయం అందిస్తుందని, పీఎం సురక్ష బీమా అమలు చేస్తుందని చెప్పారు. ఉపాధి హామి, ఐకేపీ, వైద్యం, అంగన్‌వాడీ పథకాలపై ఆయాశాఖల అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సదాశివపల్లి సర్పంచ్ శోభ, ఏపీఎం సంగమేశ్వర్ పాల్గొన్నారు.


రాజిపేటలో డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

- ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం


పెద్దశంకరంపేటలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: పేదలు బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలో కాంగ్రెస్ పార్టీ 138 ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. చేగుంటలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, సర్పంచ్ కాశబోయిన భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి, మాసాయిపేట మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచి పెట్టారు.

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు సుప్రభాతరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ఎంపీటీసీ నాగులు, పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షుడు నజీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాజి స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే శేరిపల్లి, జప్తిశివనూర్, సంకాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.

చిన్నశంకరంపేట(మెదక్): రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండెల సాయిలు అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కౌడిపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.


చేగుంటలో..


నిజాంపేటలో..


రామాయంపేటలో..

రెండు పూరి గుడిసెలు దగ్ధం

టేక్మాల్(మెదక్): ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రెండు పూరి గుడిసెలు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన మండలంలోని షాబాద్ తాండా పంచాయతీ నల్లకుంటలో బుధవారం రాత్రి చోటు జరిగింది. తండాకు చెందిన ముదావత్ నాజీ, ముదావత్ కల్పన పూరిగుడిసెలు పక్కపక్కనే ఉన్నాయి. ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో నిప్పంటుకుంది. మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకుండాపోయింది. దాచుకున్న నగదు, బంగారు, వెండి ఆభరణాలు కాలి బూడిదయ్యాయి. సంఘటన స్థలానికి ఆర్ఐ సాయి శ్రీకాంత్ చేరుకొని వివరాలను సేకరించారు. బాధితులకు ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని తండావాసులు కోరారు.

సేవారత్న పురస్కారం

టేక్మాల్(మెదక్): సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండలంలోని వెల్పుగొండ మాజీ సర్పంచ్ గంధం పోలు డాక్టర్ అంబేద్కర్ సేవారత్న పురస్కారం గురువారం అందుకున్నారు. ×ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ జాతీయ సాహితీ కళాసేవ ప్రతిభా పురస్కారం హైదరాబాద్ త్యాగరాయ గానసభలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇందిర చేతుల మీదుగా అందుకున్నట్లు పోలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దాం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్


రామాయంపేటలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్

రామాయంపేట(మెదక్): పార్టీల ప్రమేయం లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పిలుపునిచ్చారు. గురువారం రామాయంపేట ఎంపీపీ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏసమస్య వచ్చినా తన దృష్టికి తీసుకరావాలన్నారు. తొలిసారి రామాయంపేట వచ్చిన సందర్భంగా ఆయనను ఎక్సైజ్ సీఐ జయసుధ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భిక్షపతి, జెడ్పీటీసీ సంధ్య, వైస్‌ఎంపీపీ స్రవంతి, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ రజనీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన గ్రామసభ తనిఖీ

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల పరిధి నందిగామలో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలో వివాహానికి హాజరై తిరిగి వెళ్తున్న క్రమంలో నందిగామ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజాపాలన సభను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట టీపీసీసీ అధ్యక్షుడు సుప్రభాతరావు, పల్లె రాంచంద్రగౌడ్, రమేష్ రెడ్డి, నందిగామ సర్పంచ్ లద్ద ప్రీతి, ఎంపీటీసీ సురేష్, నందిగామ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

శిక్షణ తరగతులకు ఎంపిక

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి గోమారం గ్రామంలో జనవరి 4న నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రథమ్ సంస్థ కోఆర్డినేటర్ రసూల్ గురువారం తెలిపారు. ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల లోపు నిరుద్యోగ యువతీ యువకులకు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీసీ, ప్రథమ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలన్నారు.